క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

అరసవల్లి : నగరంలో 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా డీ–2 పరిధిలో పలు ప్రాంతాల్లో శనివారం ఉదయం 7 నుంచి 9 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈపీడీసీఎల్ ఈఈ ఎస్.బయ్యన్నాయుడు, డీ–2 ఏఈ జె.సురేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్ట్స్ కాలేజి రోడ్డు, శాంతినగర్ కాలనీ, హడ్కో కాలనీ, బలగ, ఆదివారంపేట, బుచ్చిపేట, హోమియోనగర్, డేఅండ్‌నైట్ జంక్షన్, రైతుబజార్, చిన్నబజార్ రోడ్డు, ఇల్లిసిపురం, సాలివీధి, సానావీధి, పరాంకుశనగర్, పాలకొండ రోడ్డు, కృష్ణాపార్కు, కెల్లవీధి, పెద్దరెల్లి వీధి, పి.ఎస్.కాలనీ, కిమ్స్ రోడ్డు, భైరవానిపేట తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

పిషిని సబ్‌స్టేషన్ పరిధిలో రేపు..

రణస్థలం: మండలంలోని పిషిని సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఆదివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ బయ్యన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.

ఉపాధి వేతనదారులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు



ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేస్తున్న దృశ్యం

లావేరు: మండలంలోని పెదలింగాలవలస పంచాయతీ పరిధిలో ఉపాధి పనులు చేస్తున్న వేతనదారులకు ఫీల్డ్ అసిస్టెంట్ బి.సత్యం, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు శుక్రవారం ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ప్రస్తుతం ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున వేతనదారులు పనులు చేసేటప్పుడు వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

దివ్యాగుల శాఖ ఏడీని కలిసిన జిల్లా కమిటీ సభ్యులు

శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల శాఖ ఏడీ కవిత కొత్తగా జిల్లాలో విధుల్లో చేరిన సందర్భంగా విభిన్న ప్రతిభావంతుల జిల్లా కమిటీ మెంబర్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కార్యాలయం రికార్డు అసిస్టెంట్ బొడ్డ శ్రీను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలియజేశారు.

భక్తిశ్రద్ధలతో హరినామ సంకీర్తనలు



సంకీర్తనలు ఆలపిస్తున్న శ్రీవారి సేవకులు

శ్రీకాకుళం అర్బన్: నగరంలోని కలెక్టర్ బంగ్లా దరి పవిత్ర నాగావళీ నదీ తీరాన కల్యాణ వేంకటేశ్వర దేవస్థానంలో శుక్రవారం శ్రీవారి జన్మ నక్షత్రం శ్రవణం సందర్భంగా ప్రాతః కాలంలో శ్రీవారి సేవకులు నగర వీధుల్లో హరినామ సంకీర్తనలు నిర్వహించారు. ఆలయ అర్చకులు బూరాడ వంశీ ఆధ్వర్యంలో శ్రీవారు, అమ్మవార్లకు క్షీరాభిషేకం, పంచామృతాభిషేకం చేసి నిజరూప దర్శనము, హోమం జరిపించారు. సాయంత్రం నవనీత పంచహారతులు, భజన కార్యక్రమంలు చివరిగా పవళింపు సేవతో ముగించారు. కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షులు లోకనాథం, నందికేశ్వరరావు, అధ్యక్ష, కార్యదర్శులు మల్రి యోగేశ్వరరావు, బెహరా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయాన్ని అలవర్చుకోవాలి



నవధాన్యాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

మెళియాపుట్టి: రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని అలవర్చుకోవాలని రాష్ట్ర ప్రకృతి వ్యవసాయ విభాగానికి చెందిన అధికారులు ప్రకాష్, హేమసుందర్ అన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగుచేసిన పంటలను ఆహారంగా తీసుకోవడం ద్వారా రాబోవుతరాలకు మెరుగైన ఆరోగ్యాన్ని ఇవ్వగలమన్నారు. పెద్దపద్మాపురం గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శుక్రవారం అవగాహన కల్పించారు. నవధాన్యాల సాగును ప్రస్తుతం కొంతమంది రైతులు చేస్తున్నట్లు తెలుసుకున్నారు. ప్రకృతి వ్యవసాయంతో చేకూరే లాభాలను వివరించారు. రైతులందరూ పూర్తిస్థాయిలో ప్రకృతి సేద్యానికి మారాలని..దీనికి సిబ్బంది సహకరిస్తారన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే నివృత్తి చేసుకోవాలన్నారు. గ్రామంలోని శతశాతం రైతులు ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తిచూపుతున్నట్లు తెలిపారు. అనంతరం పలువురు రైతులకు నవధాన్యాల కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మాలతిలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు ఉర్లాన హంసమ్మ, ఋషి, శ్రీధర్, సిబ్బంది మాధవి, పాపయ్య, లక్ష్మీకాంతం, జయలక్ష్మి ఉన్నారు.

పథకాలు వివరిస్తూ..

సమస్యలు తెలుసుకుంటూ..

- ప్రతి ఇంటికీ పథకం.. అదే జగనన్న లక్ష్యం
- గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే కిరణ్



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

జి.సిగడాం:

సంక్షేమాన్ని వివరిస్తూ, సమస్యలు తెలుసుకుంటూ ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ శుక్రవారం దేవరవలస సచివాలయం పరిధిలోని కప్పరాం, మంగమ్మపేట, దేవరవలస గ్రామాల్లో గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నాలుగేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. బడుగు, బలహీన వర్గాల్లో అర్హులందరికీ సంక్షేమ పథకాలు చేరువ చేయడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమన్నారు. అర్హతలు ఉండి ఇంకా పథకాలు అందకపోతే సంబంధిత గ్రామ వలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి తెలియజేయాలన్నారు. పథకాల కోసం ఎవరికి ఎటువంటి లంచాలు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం స్థానికులు పలు సమస్యలు విన్నవించారు. రహదారి, కుళాయిలు, కాలువ సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జిల్లా సెంట్రల్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ తిరుమరెడ్డి గౌరీశంకరరావు, ఎంపీటీసీ సభ్యులు తిరుమరెడ్డి విజయలక్ష్మి, తిరుమరెడ్డి లక్ష్మణరావు, జక్కంపూడి రమణ, జనసాల ధనుంజయరావు, యరబోలు సింహాచలం, మండల బూత్ కన్వీనర్ ఆబోతుల జగన్నాథం, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మక్క వెంకటసాయి, పీఏసీఎస్ చైర్మన్ ఏర్నేన ప్రకాశరావు, పల్లేటి సన్యాసిరావు, జేసీఎ కన్వీనర్ డోల వెంకటరమణ, వైస్ ఎంపీపీ తోలేటి వెంకటరావు, డీసీఎంస్ డైరెక్టర్ నక్క ప్రసాదరావు, సర్పంచ్‌లు భూపతి సురేషకుమార్, తొత్తడి రామారావు, ఎంపీడీఓ ఎస్.శ్రీనివాసరావు, ఏఈఈలు కె.తిరుపతిరావు, బగాది భాగ్యలక్ష్మి, ఏపీఎం రెడ్డి రామకృష్ణంనాయుడు, ఏపీఓ చోళ్ల సత్యనారాయణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



చేనేత కార్మికుల కష్టాలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

జగనన్న ఆదుకున్నారు..



నా భర్త రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఉండటానికి ఇల్లు లేక ఇద్దరు పిల్లలతో ఇబ్బందులు పడ్డాను. జగనన్న అధికారంలోకి వచ్చిన తర్వాత ఇల్లు మంజూరైంది. వివిధ పథకాలతో రూ.5లక్షల7వేల లబ్ధి చేకూరింది. జగనన్నకు రుణపడి ఉంటాం.

– నల్ల విజయలక్ష్మి, దేవరవలస, జి.సిగడాం మండలం

వందేళ్లు చల్లగా ఉండుబాబూ

దేవరవలసకు చెందిన ఈ వృద్ధురాలి వయస్సు 105 ఏళ్లు. పేరు పందిరిపల్లి రామలక్ష్మి. ఒంటరిగా ఉంటోంది. జగనన్న ఇచ్చిన వృద్ధాప్య పింఛన్‌తోనే జీవనం సాగిస్తోంది. శుక్రవారం ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ నిర్వహించిన గడసగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పథకాల కరపత్రంపై సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఫొటో చూసి 'బాబూ నీవు వందేళ్లు పరిపాలించాలి.. మాలాంటి పేదలకు దేవుడులా ఆదుకుంటున్నావు..' అంటూ మురిసిపోయింది.



● ప్రత్యేక అలంకరణలో సంతోషిమాత



పాత శ్రీకాకుళంలోని సంతోషిమాత ఆలయంలో సంతోషిమాత అమ్మవారు మూలవిరాట్టుకు వైశాఖ బహుళ సప్తమి సందర్భంగా శుక్రవారం తెల్లవారుజామున సుప్రభాతసేవ, మహాన్యాసపూర్వక ఏకాదశ సహిత, నమక చమక పంచ సూక్తాలతో క్షీరాభిషేకం నిర్వహించారు. పరిమళ సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేశారు. అమ్మవారికి సుగంధ పరిమళ శోభిత పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అర్చకులు మోదుకూరి కిరణ్‌శర్మ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

– శ్రీకాకుళం అర్బన్

రెండు పూటలా పనిచేస్తే ఉపాధి గిట్టుబాటు

జి.సిగడాం: ఉపాధి హామీ వేతనదారులు రెండు పూటలా నిర్దేశిత కొలతల్లో పనిచేస్తే వేతనం గిట్టుబాటు అవుతుందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మధుపాంలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 7 నుంచి 10 గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి 6 గంటల వరకు పని చేస్తే రూ.272 వేతనం వస్తుందని చెప్పారు. పనిప్రదేశంలో మంచినీరు, మజ్జిగ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. పని ప్రదేశంలో టెంట్లు, ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని వేతనదారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జిల్లా సెంట్రల్ బ్యాంకు మాజీ డైరెక్టర్ తిరుమరెడ్డి గౌరీశంకరావు, ఏర్నేన ప్రకాశరావు, ఎంపీడీఓ ఎస్.శ్రీనివాసరావు, ఏఈఈ బగాది భాగ్యలక్ష్మి, ఏపీఓ చోళ్ల సత్యనారాయణ, ఎఫ్ఏ పోలయ్య పాల్గొన్నారు.



మధుపాంలో ఉపాధి పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

పరిసరాల శుభ్రత పాటించాలి

ఎచ్చెర్ల: వీధుల్లో వాడుకనీరు, మురుగునీరు నిల్వ లేకుండా పరిశుభ్రత పాటించాలని ఏఎన్ఎం కుమారి సూచించారు. శుక్రవారం ధర్మవరం పీహెచ్‌సీ సబ్‌సెంటర్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, సంయుక్తంగా ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలను పొడిగా ఉంచాలన్నారు. దోమలు ఉద్భతిని అరికట్టాలన్నారు.



మురుగు నిల్వలను పరిశీలిస్తున్న వైద్యసిబ్బంది

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

రణస్థలం/లావేరు: అంగన్‌వాడీ కేంద్రాల్లో కార్యకర్తలు, సహాయకుల పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఐసీడీఎస్ రణస్థలం పీఓ సీహెచ్ ఝాన్సీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రణస్థలం మండలం కుమ్మరిపేట అంగన్‌వాడీ సహాయకులు (బీసీ–బి), లావేరు మండలం బెజ్జిపురం–1 సహాయకులు, అంగన్‌వాడీ కార్యకర్త (ఓసీ), లావేటిపాలెం అంగన్వాడీ కార్యకర్త (ఎస్సీ), కొండకుంకాం అంగన్‌వాడీ సహాయకులు(ఎస్టీ) పోస్టుల భర్తీకి దరఖాస్తులు స్వీకరణ ప్రారంభమైందని పేర్కొన్నారు. 21 నుంచి 35 ఏళ్ల మధ్య వయస్సు ఉండాలని తెలిపారు. అర్హత కల్గిన మహిళా అభ్యర్థులు ఈ నెల 19న సాయంత్రం 5గంటలలోపు రణస్థలం ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని కోరారు. పదో తరగతి ఉత్తీర్ణత, కుల ధ్రువీకరణ, వివాహ ధ్రువీకరణ, స్థానికత ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, రేషన్‌కార్డు జిరాక్స్ కాపీలను దరఖాస్తుకు జత పరచాలని సూచించారు. పూర్తి వివరాలకు ఐసీడీఎస్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

శ్రీకాకుళం అర్బన్: శ్రీకాకుళం నగర పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ సహాయకుల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐసీడీఎస్ శ్రీకాకుళం అర్బన్ ప్రాజెక్టు సూపర్‌వైజర్ పి.శోభారాణి తెలిపారు. 32వ వార్డు అలబానవీధి అంగన్‌వాడీ కేంద్రంలో సహాయకురాలు(ఎస్సీ), 7వ వార్డు రెల్లివీధి కాన్వెంట్ జంక్షన్ అంగన్‌వాడీ కేంద్రంలో సహాయకురాలు(ఓసీ ఈడబ్ల్యూఎస్) పోస్టుల కోసం అర్హులైన స్థానిక వివాహిత మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

ఫిర్యాదులపై సకాలంలో స్పందించండి

జి.సిగడాం : ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన స్పందనకు వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని తహసీల్దార్ పప్పల వేణుగోపాలరావు ఆదేశించారు. శుక్రవారం తన కార్యాలయంలో వీఆర్‌ఓలు, సర్వేయర్లు, సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిన్న సమస్యలను గ్రామస్థాయిలో పరిష్కరించాలన్నారు. జగనన్న భూ సర్వే విజయవంతంగా జరుగుతోందన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీటీ నిర్మల, ఆర్ఐ రామచంద్రరావు, వీఆర్‌ఓలు భూపతి నర్సింగరావు, నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దార్ వేణుగోపాలరావు

వెయ్యి కిలోల పీడీఎస్ బియ్యం పట్టివేత

సరుబుజ్జిలి: గోనెపాడు గ్రామానికి చెందిన సింగుపురపు శ్రీనివాసరావు ఇంట్లో అక్రమంగా నిల్వ చేసిన వెయ్యి కిలోల పీడీఎస్ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు శుక్రవారం దాడి చేసి పట్టుకున్నారు. బియ్యాన్ని సీజ్‌చేసి 6–ఏ కేసు నమోదు చేసినట్లు విజిలెన్స్ ఎస్సై రామారావు తెలిపారు. సీజ్ చేసిన బియ్యాన్ని స్థానిక ఎంఎల్ఎస్ గొడాం అధికారులు అప్పగించామన్నారు. దాడుల్లో సీఎస్‌డీటీ డబ్బీరు రామకృష్ణ, వీఆర్వో రామరాజు తదితరులు పాల్గొన్నారు.

నాడు–నేడు పనులపై సమీక్ష

రణస్థలం: శరవేగంగా నాడు–నేడు రెండో విడత పనులు పూర్తి చేయాలని ఏఈ కొంక్యాన సురేష్ ఆదేశించారు. రణస్థలం మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో శుక్రవారం ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో నాడు–నేడు పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ, ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాల భవనాలకు రూ. 12.26 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఎంఈఓ ఎ.త్రినాథరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏఈ సురేష్

రైతులందరికీ పథకాలు చేరాలి

ఎచ్చెర్ల క్యాంపస్: అర్హతగల ప్రతి రైతుకు ప్రభుత్వ పథకాలు చేరాలని ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. ఎచ్చెర్ల మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. వ్యవసాయ, అనుబంధ అంశాలపై సమీక్ష చేపట్టారు. ఈ–క్రాప్ పూర్తిచేయటం, వెబ్ ల్యాండ్‌లో పేర్ల నమోదు, రైతు భరోసా కేంద్రాల నిర్మాణం, నారాయణపురం కుడి కాలువ మరమ్మతులు, వైఎస్సార్ జలకళ పథకం అర్హులకు వర్తింపజేయటం, పశువులకు లంపి స్కిన్ వ్యాక్సిన్లు వేయటం వంటివి చేపట్టాలని నిర్ణయించారు. ఆర్‌బీకేల ద్వారా రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితుడు మాడుగుల మురళీధర్ బాబా, ఎంపీడీఓ కుమార్ పట్నాయక్, ఉద్యానవన అధికారి అనూష, నీటి పారుదల శాఖ ఏఈ రమణ, సలహా మండలి సభ్యులు అల్లు సూర్యనారాయణ, గవిరెడ్డి రవికుమార్ పాల్గొన్నారు.



వ్యవసాయ సలహా మండలి సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ చిరంజీవి

కొనసాగుతున్న వేసవి విజ్ఞాన శిబిరాలు

శ్రీకాకుళం అర్బన్: విద్యార్థులు మాతృభాష తెలుగుపై పట్టు సాధించాలని ఉపాధ్యాయులు టి.ఎర్రమ్మ, ఎస్.ఈశ్వరరావు అన్నారు. వేసవి విజ్ఞాన శిబిరాల్లో భాగంగా జిల్లా కేంద్ర గ్రంథాలయంలో విద్యార్థులకు శుక్రవారం తెలుగు వ్యాకరణంపై అవగాహన కల్పించారు. దైనందిన జీవితంలో మాట్లాడే భాషపై పట్టు సాధించాలన్నారు. కార్యక్రమంలో టి.రాంబాబు, పి.రామమోహన్, గణేష్ పాల్గొన్నారు.

మహనీయుల చరిత్ర చదవాలి

ఎచ్చెర్ల క్యాంపస్: మహనీయుల జీవిత చరిత్రలు విద్యార్థులు చదవాలని ఎచ్చెర్ల గ్రంథాలయ అధికారి ఎం.నీలమ్మ అన్నారు. వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులకు మహనీయులు జీవిత చరిత్ర ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయుడు విజయ్‌కుమార్ హాజరై ఏపీజే అబ్దుల్ కలాం జీవిత చరిత్ర, విద్యార్థులు నేర్చుకోవాల్సిన అంశాలను వివరించారు.

గణితంపై భయం వీడాలి

ఎచ్చెర్ల: గణతంపై విద్యార్థులు భయం వీడాలని గ్లోబల్ ఇంటలి స్కూల్ మ్యాథ్స్ అసిస్టెంట్ తంగి కృష్ణారావు అన్నారు. ధర్మవరం శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణా శిబిరంలో భాగంగా సులభ గణిత పద్ధతులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక అంశాలపై పట్టుసాధిస్తే గణితం అంటే భయం పోతుందన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఎం.చంద్రశేఖరరావు, సహాయకులు బి.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సైన్స్‌పై అవగాహన అవసరం

లావేరు: సైన్సు పట్ల విద్యార్థులు మక్కువ పెంచుకోవాలని రిసోర్సుపర్సన్ షణ్ముఖరావు అన్నారు. మురపాక, లావేరు శాఖా గ్రంథాలయాల్లో వేసవి విజ్ఞాన శిబిరాలలో భాగంగా ముద్రాలు, అడవులు, సరస్సుల ప్రాముఖ్యతను వివరించారు. లావేరు గ్రంథాలయంలో రిసోర్సు పర్సన్ రమాదేవి విద్యార్థులకు చిత్రలేఖనంలో శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రంథాలయ సహాయకుడు ఎ.గడ్డెయ్య తదితరులు పాల్గొన్నారు.

క్యారమ్స్ పోటీలు

శ్రీకాకుళం అర్బన్: బలగ శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులకు క్యారమ్స్ పోటీలు నిర్వహించారు. గ్రంథాలయాధికారి పి.ఉగ్రసేను ఆధ్వర్యంలో 28 మంది చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ చాటారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సహాయకురాలు కె.అనిత తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం అర్బన్: క్యారమ్స్ పోటీల్లో పాల్గొన్న చిన్నారులు



శ్రీకాకుళం అర్బన్: వ్యాకరణంపై అవగాహన కల్పిస్తున్న ఎర్రమ్మ



లావేరు: సైన్సు ఆవశ్యకతను వివరిస్తున్న రిసోర్సుపర్సన్ షణ్ముఖరావు



ఎచ్చెర్ల: అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయుడు తంగి కృష్ణారావు



ఎచ్చెర్ల క్యాంపస్: విజ్ఞాన శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు

చేపల యూనిట్ పరిశీలన

పోలాకి: మత్స్యశాఖ ఆధ్వర్యంలో 60 శాతం రాయితీపై ఏర్పాటు చేస్తున్న లైవ్ ఫిష్ వెండింగ్ అండ్ సప్‌లై యూనిట్‌ను ఏడీ సంతోష్‌కుమార్ శుక్రవారం పరిశీలించారు. చల్లబంద వద్ద రూ. 20 లక్షలతో ఏర్పాటు చేస్తున్న ఈ యూనిట్లో టన్ను లైవ్‌ఫిష్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవటంతోపాటు అక్కడే ఐస్‌ప్లాంట్ నిర్మాణం చేపడుతున్నట్లు ఫిషరీస్ డెవలప్‌మెంట్ అధికారి సురేష్‌కుమార్ తెలిపారు. ఇది జిల్లాలోనే మొదటదన్నారు. దీంతోపాటు ప్రతి సచివాలయం పరిధిలోనూ ఫిష్‌ఆంధ్రా యూనిట్లు పెట్టుకునేందుకు ఆసక్తిగల యువకులకు రాయితీ అందజేస్తున్నట్లు చెప్పారు. అలాగే మత్స్యసాగుబడి కార్యక్రమంలో భాగంగా ప్రతివారం ఆక్వా రైతులకు, మైదాన ప్రాంత మత్స్యకారులకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు.



చేపల యూనిట్‌ను పరిశీలిస్తున్న మత్స్యశాఖ అధికారులు

మహిళా సంఘాలన్నీ 'ఏ' గ్రేడ్‌లో ఉండాలి

పోలాకి:

ప్రతి సచివాలయం పరిధిలోని మహిళా సంఘాలన్నీ ఏ–గ్రేడ్‌లో ఉండేలా చర్యలు తీసుకోవాలని డీఆర్‌డీఏ పీడీ విద్యాసాగర్‌రావు సిబ్బందికి సూచించారు. చీడివలస సచివాలయం పరిధి జిల్లేడుమాకివలసలోని గ్రామసమైఖ్య సంఘ సమావేశానికి శుక్రవారం ఆయన హాజరయ్యారు. సభ్యులందరికీ ప్రభుత్వ సంక్షేమపథకాలపై అవగాహన కలిస్తూ, వారికి ఆర్థికభరోసా కల్పించేలా రుణాలు ఇప్పించి తిరిగి సక్రమంగా చెల్లించేలా ఆర్థిక క్రమశిక్షణ అలవర్చుకునేలా తీర్చిదిద్దాలని చెప్పారు. సభ్యులందరికీ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో జాబ్‌కార్డులు ఇప్పించి వేసవిలో వలసలు నిలువరించి తద్వారా వచ్చే వేతనంతో పొదుపుఖాతాలు కొనసాగించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సమావేశంలో ఏపీఎం రాజారావు, సిబ్బంది పాల్గొన్నారు.

●నర్సుల సేవలు వెలకట్టలేనివి



ఆస్పత్రుల్లో రోగులకు నర్సులు చేసే సేవలు వెలకట్టలేనివని వక్తలు అన్నారు. నగరంలోని రిమ్స్ ఆస్పత్రిలో నర్సుల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సులు చేస్తున్న సేవలను పలువురు కొనియాడారు. అనంతరం కరోనా సమయంలో సేవలందించి, మృతి చెందిన నర్సులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రసన్న కుమార్, ఆర్ఎంవో సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

– శ్రీకాకుళం